సీతం లో క్యాంపస్ ఇంటర్న్‌షిప్ & ప్లేస్‌మెంట్ డ్రైవ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సీతం కాలేజ్ లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో డిగ్రీ మరియు పీజీ విద్యార్థుల కోసం సారధి ఫైనాన్స్ సంస్థతో కలిసి పూల్ క్యాంపస్ ప్రీ-ప్లేస్‌మెంట్ టాక్, ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ డ్రైవ్‌లో ఎంపికైౖ విద్యార్థులు ఇంటర్న్‌షిప్ , ప్లేస్‌మెంట్ అవకాశాలను పొందారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి సారధి ఫైనాన్షియల్ సర్వీసెస్ కంట్రీ హెడ్ (హెచ్ఆర్) సంగీతా మజుందార్ విస్తృతమైన కెరీర్ అవకాశాలు ఉన్నాయని విద్యార్థుల అందిపుచ్చుకోవాలని సూచించారు. సీతం డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను బలోపేతం చేసుకొని, పూల్ క్యాంపస్ డ్రైవ్‌లను కెరీర్ నిర్మాణానికి ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు.సీతం ప్రిన్సిపాల్ డా. డి.వి. రామమూర్తి మాట్లాడుతూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించడంలో ఇలాంటి ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు కీలకమని, విద్యార్థులు నిరంతరం నేర్చుకునే దృక్పథంతో ఉండాలని పేర్కొన్నారు.మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్ఓడి డా. ఎస్. వరూధిని మాట్లాడుతూ విద్యార్థుల ఉద్యోగ నైపుణ్యాల అభివృద్ధి కోసం విభాగం తరచుగా పరిశ్రమ-అకాడెమిక్ అనుసంధానకార్యక్రమాలనుకొనసాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు సూచనలు

శివరాం పాఠశాలలో పోలీసుల అవగాహన

విశాలాంధ్ర-గరివిడి: శివరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పోలీసు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ రాఘవులు, సీఐ శంకర్రావు, ఎస్ఐ బి.లోకేశ్వరరావు హాజరై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు పిల్లలకు బాలల హక్కులు, గుడ్‌టచ్-బ్యాడ్ టచ్, పోక్సోచట్టం, అలాగే రోడ్ రూల్స్ గురించి సవి వరంగా వివరించారు. విద్యార్థులు అడిగిన చదువు, భవిష్యత్ లక్ష్యాలకు సంబంధించిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇస్తూ పిల్లలను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి. రమణ, గ్రామ పెద్దలు కుమిలి శ్రీను, గవిడి దళి నాయుడు, ఎంపిటిసి, పాఠశాల బోధక సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల భద్రత, శిక్షణ, అవగాహన కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

జొన్నవలసలో 'అన్నదాత సుఖీభవ' ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్: విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సూచనలతో 'అన్నదాత సుఖీభవ' ఇంటింటి ప్రచార కార్యక్రమం జొన్నవలస గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కర్రోతు వెంకట నరసింగరావు, మండల పార్టీ అధ్యక్షులు గంటాపోలి నాయుడు, జొన్నవలస ఎంపీటీసీ సభ్యులు పూసపాటి రాజేష్ వర్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ బొబ్బది చంద్రు నాయుడు, మాజీ సర్పంచ్ ఎం.నారాయణ, టిడిపి నాయకులు దాసరి సన్యాసిరావు, పాసి అప్పలనాయుడు, పీతల కోదండరాం, ఉప్పడ శ్రీను, ఎంఎంట శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన రైతులను కలిసి ఇప్పటివరకు రెండు విడతల్లో విడుదలైన ఆర్థిక సాయం, అలాగే కూటమి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సబ్సిడీల వివరాలతో కూడిన కరపత్రాలను అందించి వారికి అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి రైతు ఇంటిని సందర్శిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న చర్యలను నేతలు వివరించారు.

చెట్ల కిందకి చేరిన వాహనాలు...!

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో తడి చెత్త పొడి చెత్త పరిశుభ్ర పరిచే వాహనాలు కొన్ని చోట్ల చెట్లకింద చేర్చారు. సంవత్సారాలు తరబడి ఈ వాహనాలు చెట్టు కింద పెట్టీ తుప్పు పట్టిపోయిన పట్టించుకునే అధికారులే కరువ య్యారని ప్రజలు వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రజలకు కేంద్ర రాష్ట్రం స్వచ్ఛభారత్ పేరుతో దేశ వ్యాప్తంగా తడి చెత్త పొడి చెత్త మండల స్థాయి లో గ్రామ స్థాయిలో ప్రజలను పరిశుభ్రం గా ఉంచాలనే ఉద్దేశంతో నిరంతరం చెత్తను శుభ్రపరిచి రవాణా చేసి వేరే ప్రాంతాలకు తరలించి చెత్తను డంపింగ్ చేసి సంపదను సృష్టించాలని అలాగే గ్రామ స్థాయి ప్రజల ఆరోగ్యాలను పరిశుభ్రం గా ఉంచేందుకు స్వచ్ఛ భారత్ పేరుతో వాహనాలు మంజూరు చేసి మండల స్థాయిలో గ్రిన్ అంబాసిడర్ లను నియమించారు. అలాంటప్పుడు ఇలా చెత్త పరిశుభ్ర పరిచే వాహనాలను చెట్లు కింద తుప్పు పట్టినట్లు ఉంచితే స్వచ్ఛభారత్ ఆశయాలు కొనసాగు తాయా, ప్రజలు పరిశుభ్రం గా ఉంటారా అని ప్రజలు నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికయినా మండల స్థాయి అధికారులు దృష్టి పెట్టి ఎక్కడెక్కడ పక్కన పెట్టిన వాహనాలు కానీ, రిక్షాలు కానీ వాటిని మళ్ళీ గ్రామ పరిశుభ్రం కోసం వినియోగించినట్లు అయితే స్వచ్ఛ భారత్ ఆశయాలు నేర్వేర్చినట్లు అవుతుందని జిల్లా స్థాయి అధికారులను ప్రజలు కోరుతున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- లక్కవరపు కోట: మండలంలోని గొల్జాం గ్రామంలో సర్పంచ్ తూర్పాటి సంతోషమ్మ, రామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని సర్పంచ్ తూర్పాటి సంతోషమ్మ, రామకృష్ణ దంపతులు తెలిపారు. గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వైద్య అధికారులు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో మొత్తం 55 మంది పరీక్షలు చేయించుకోగా అందులో 23 మంది కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం వైద్య అధికారులు దీపక్, ఎస్ జోగారావు నిర్వహించారని తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు భీమసింగి విద్యార్థిని ఎంపిక



విశాలాంధ్ర-జామి: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు భీమసింగి జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన అల్తి దివ్యశ్రీ ఎంపికయినట్లు పాఠశాల హెచ్ఎం కొవ్వాడ చంద్రశేఖర్ తెలిపారు. ఈనెల 28నుంచి30వ తేదీ వరకు అండర్-14 విభాగంలో 69వ రాష్ట్ర స్థాయి పోటీలు అనకాపల్లి జిల్లా లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన దివ్యశ్రీని పాఠశాల సిబ్బంది, గ్రామ సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి, ఎంపిటిసి దనియాల హైమావతి తదితరులు అభినందించారు.

చిన్న మత్తుకి పెద్ద జీవితాన్ని పణంగా పెట్టొద్దు...!

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా విశాఖపట్నం రేంజ్ పరిధిలో ప్రారంభించిన అభ్యుదయం సైకిల్ యాత్ర విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్ ఆదేశాలతో, విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ ఉత్తర్వులతో గురువారం జిల్లా నెల్లిమర్ల , బొండపల్లి మండలాలలో విశేష స్పందనతో కొనసాగింది. మొదటగా నెల్లిమర్ల మిమ్స్ కళాశాల వద్ద గంజాయి, మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు, యువత పాల్గోన్నరు. ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ కర్రోతు బంగార్రాజు, ఎ.పి. మార్క్ ఫెడ్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన యువత భవిష్యత్తును, మన దేశ అభివృద్ధిని ప్రభావితం చేసే ఒక పెద్ద ప్రమాదం గంజాయి , డ్రగ్స్ అని అన్నారు. ఇప్పటి తరంలో ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమవుతుంది? అనే ఆసక్తి, స్నేహితులు చేస్తున్నారు కదా అనే ఒత్తిడి, నాకు ఏం కాదులే" అనే నిర్లక్ష్యం చాలా మందిని మెల్లగా వ్యసనం వైపు నెడుతోందన్నారు. కావున యువత అప్రమత్తంగా ఉంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ లక్ష్యాల మీద దృష్టి పెట్టాలని సూచించారు. యువత మరియు విద్యార్థులకు గంజాయి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలపై వివరిం చారు. ఈ అభ్యుదయం సైకిల్ యాత్ర పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు సాగుతుందని, సమాజంలో మార్పు కోసం చేపడుతున్న ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. గంజాయి , డ్రగ్స్ నిర్మూలనకు జిల్లా పోలీసులు అనేక చర్యలుచేపడుతున్నారన్నారు. మత్తు పదార్థాల విక్రయం, రవాణా, నిల్వ, వినియోగం వంటి అక్రమ చర్యల్లో పాల్గొని జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. అనంతరం అక్కడ ఉండే విద్యార్థులు , ప్రజలతో యాంటి డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ సమాజాన్ని నాశనం చేస్తాయని, ప్రజల సహకారంతో డ్రగ్ ఫ్రీ జిల్లాగా విజయనగరం ఉండాలని కోరారు. భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రామకృష్ణ మాట్లాడుతూ - యువత మరియు విద్యార్థులకు గంజాయి మరియు మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలపై వివరించారు. విద్యార్థులు పట్ల ఉపాధ్యాయుల పర్యవేక్షణ పెరగాలని, అదేవిధంగా తల్లితండ్రులు తమ పిల్లల పట్ల మరింత శ్రద్ధ వహించాలన్నారు. సమాజంలో జరుగుతున్న చెడు పట్ల యువత అవగాహన కలిగి ఉండాలని, చెడు వ్యసనాల జోలికి వెళ్ళకుండా భవిష్యత్తును అందంగా మలుచుకోవాలన్నారు. సమాజంలో మార్పు కోసం చేపడుతున్న ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని అందరినీ కోరారు. అనంతరం గంజాయి మరియు మాదక ద్రవ్యాల పై సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తదుపరి ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను గౌరవ కర్రోతు బంగార్రాజు, ఎ.పి. మార్క్ ఫెడ్ చైర్మన్ జండా ఊపి ప్రారంభించారు. సైకిల్ యాత్రలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంకల్ప రథం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, అక్కడ నుండి అభ్యుదయం సైకిల్ ర్యాలి కోలాటాలు, వాయిద్యాలు, తీన్మార్, డిజెల నడుమ జన సందోహంతో కలిసి మార్గ మధ్యలో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తు రామతీర్థాలు, మొయిద, జరజాపుపేట గ్రామ జంక్షన్ మీదుగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం వద్దకు చేరుకుంది. విద్యార్థులు, యువత ర్యాలీతో పాటు నడుస్తూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రామకృష్ణ, గజపతినగరం ఇంచార్జ్ సి.ఐ. కే.నారాయణరావు, డెంకాడ ఎస్ఐ సన్యాసి నాయుడు, పూసపాటిరేగ ఎస్ఐ ఐ.దుర్గ ప్రసాద్, నెల్లిమర్ల పిఎస్ఐ, బొండపల్లి ఎస్ఐ యు.మహేష్, గజపతినగరం ఎస్ఐ కే.కే.కే.నాయుడు, ఈగల్ సిబ్బంది, స్థానిక మండల నాయకులు, మిమ్స్ కళాశాల యాజమాన్యం, గాయత్రీ కళాశాల యాజమాన్యం, వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు. ..

గిరిజన విద్యాసంస్థలపై ప్రత్యేక నిఘా

సమూల మార్పులకు గిరిజన సంక్షేమ శాఖ చర్యలు

హెచ్‌పీటీఎస్ యాప్ ద్వారా ప్రతిరోజు పర్యవేక్షణ

గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ప్రస్తుతం 8 ఆశ్రమ పాఠశాలలు, 10 కాలేజీ హాస్టళ్లు పనిచేస్తున్నాయనీ, గిరిజన విద్యా సంస్థల పనితీరును మరింత మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందనీ గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక అధికారి కె. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా తాజా సాంకేతిక విజ్ఞానంతో రూపొందిన HPTS (Hostel Performance Tracking System) యాప్ ను ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ యాప్ ద్వారా హాస్టల్ నిర్వహణలో ప్రతిరోజూ జరిగే పరిశుభ్రత, పారిశుద్ధ్యం, వంట పాత్రల శుభ్రత, ఆహార నాణ్యత, క్లాస్ రూంలు, డార్మెటరీలు, టాయిలెట్లు, బాత్రూముల పరిస్థితి, ఓవర్ హెడ్ ట్యాంకులు, మినరల్ వాటర్ ప్లాంట్ల పనితీరు వంటి అంశాల ఫోటోలను తప్పని సరిగా అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే సికిల్ సెల్ అనీమియా, టీబీ, ఆస్తమా వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న విద్యార్థుల వివరాలు, ప్రతి విద్యార్థి బ్లడ్ గ్రూప్ వంటి సమాచారాన్ని కూడా యాప్ లో నమోదు చేయాల్సి ఉంటుందనీ, రూఫ్ లీకేజీలు, మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాలు వంటి భౌతిక సదుపాయాల సమస్యలను కూడా %ఎవీ%లు, వార్డెన్లు నియమిత గడువుల ప్రకారం (Daily/Weekly/Monthly) అప్లోడ్ చేయాలన్నారు. యాప్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ATWO, DST-WEO, Director of Tribal Welfare తదితర ఉన్నతాధికారులు డాష్‌బోర్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. దీంతో గ్రౌండ్ లెవెల్ పరిస్థితులను వెంటనే తెలుసుకొని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించే అవకాశం లభిస్తుందన్నారు.%నూూ% యాప్ అమలు వల్ల విద్యార్థుల భద్రత, మెనూ ప్రకారం భోజనం, పరిశుభ్రత, వైద్య శ్రద్ధ వంటి అంశాల్లో గణనీయమైన మెరుగుదల సాధ్యమవుతుందని ఆయన వివరించారు.

అందని కోఆపరేటివ్ బ్యాంకు సేవలు

పూసపాటిరేగకు వెళ్లక తప్పని దుస్థితి

వ్యవసాయం కంటే బ్యాంకు చుట్టూ తిరుగుడే ఎక్కువ!

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలోని రైతులు కోఆపరేటివ్ బ్యాంకు సేవల లోపాల వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. మండ లంలో ఉన్న పలు వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నప్ప టికీ, రైతులఖాతాలు పూసపాటిరేగలోని కార్యాలయంలోనే నిర్వహించడం వల్ల సమస్యలు రోజు రోజుకు ముదురుతున్నాయి. అరగంట పని కోసం రోజంతా తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు చెబుతున్న కష్టాలు విస్మయపరుస్తున్నాయి. మా గ్రామాల్లోనే పరపతి సంఘం ఉన్నాచిన్న పనికోసం కూడా పూసపాటిరేగకు వెళ్లాల్సివస్తుందని, తీసుకున్న అప్పులకు కూడా అక్కడ సరైన సమాచారం ఇవ్వటం లేదని ఆరోపిస్తున్నారు.అత్యవసరంగా కావాల్సిన డబ్బు సమయానికి రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటకాలంలో ఒక రోజు ఆలస్యం కూడా రైతులకు పెద్ద నష్టమే. అయితే ఖాతాలు అక్కడే ఉండడంతో డబ్బు డ్రా చేసుకోవడానికి కూడా సమయం దొరకక రైతులు విసిగి పోతున్నారు. ప్రస్తుత కాలానికే తగ్గ సేవలు ఈ కోఆపరేటివ్ బ్యాంకుల్లో లేవని అసహనం వ్యక్తం చేస్తున్నారు . బ్యాంకు అని పేరు మాత్రమే ఉంది,సేవలు మాత్రం 20 ఏళ్ల వెనుకబడి ఉన్నాయని రైతులు అంటున్నారు. ఈ సమస్య సాధారణ అసౌకర్యం కాదని, రైతుల రోజువారీ వ్యవసాయ కార్యకలాపాలపై నేరుగా ప్రభావం చూపే తీవ్ర సమస్యగా మారిందని రైతులు హెచ్చరిస్తున్నారు. దీనిపై నాయకులు, సహకార సంఘం అధికారులు స్పందించి ఖాతాల కార్యకలాపాలను మండలంలోని పరపతి సంఘాల్లోనే చేయగలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ స్థాయిలో శాశ్వత బ్యాంకింగ్ సిబ్బందిని నియమించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

అగ్ని ప్రమాదంలో సెలూన్ బడ్డీ దగ్ధం

విశాలాంధ్ర-రాజాం : రాజాం పట్టణంలోని పాలకొండ రోడ్డులో కేర్ జంక్షన్ సమీపంలో గురువారం అగ్ని ప్రమాదం సంభవించింది. రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తకు అకస్మాత్తుగా మంటలు అంటుకోవడం తో సమీపంలో ఉన్న సెలూన్ బడ్డీకి మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో సెలూన్ పూర్తిగా దగ్ధమై భారీ నష్టం జరిగింది. దుకాణ యజమాని డోలపేటకు చెందిన తవిటయ్య తెలిపిన వివరాల ప్రకారం, ఈ అగ్ని ప్రమాదంతో సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమీపంలోని ఇతర షాపులు, వ్యాపార సంస్థలకు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది.

నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపడితే తొలగిస్తాం...

విశాలాంధ్ర-విజయనగరం: నిబంధనలు అతిక్ర మించి ఎటువంటి నిర్మా ణాలు చేపట్టినా వాటిని తొలగించి వేస్తామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య హెచ్చరించారు. ఆయన ఆదేశాలతో గురువారం ప్రణాళిక సిబ్బంది స్థానిక కేఎల్ పురంలోని గంజిపేట వద్ద అనుమతులు లేకుండా ఏర్పాటుచేస్తున్న షెడ్డును తొలగించి వేసారు. నిర్మాణంలో ఉన్న షెడ్డు సామాగ్రిని అక్కడి నుండి తరలించి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ అనుమతి లేని అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని అన్నారు. చాలాసార్లు అనేక రూపాలలో ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కొంతమంది ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారన్నారు. ఇది ఎంత మాత్రం క్షమించరానిదని చెప్పారు. ఎటువంటి నిర్మాణాలకైనా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

2500 కేజీలు ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-బొబ్బిలి : ప్రజా పంపిణీ రేషన్ బియ్యం మినీవ్యాన్ లో బొబ్బిలి నుండి గర్భంలో ఉన్న పయోడ్ రైస్ మిల్లులకు తరలిస్తుండగా మార్గమధ్యంలో రంగరాయపురం కునికివాని వలస దారిలో అదే గ్రామానికి చెందిన సురేష్ వ్యక్తి రేషన్ బియ్యం తో వెళుతున్న వ్యాన్ ను నిలుపుదల చేసి సివిల్ సప్లై ఉప తహాశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్ కు సమాచారం అందించారు. సివిల్ సప్లై ఉప తహాశీల్దార్ 6 ఏ కేసు నమోదు చేసి వ్యాన్ తో ఉన్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ ఎం శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అమ్మకాలు చేసిన కొనుగోలు చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మా భూమి పేరు ఆన్లైన్లో ఎలా మారింది? తాహశీల్దార్‌కు బాధితుల ఫిర్యాదు

విశాలాంధ్ర-పూసపాటిరేగ: సాధారణ రైతు తన పూర్వీకుల భూమిని తన పేరుకు మార్పు చేసుకోవడానికి సచివాలయంలో దరఖాస్తు చేస్తే, పత్రాలు పూర్తిగా ఉన్నా ఏదో కారణంతో ఆలస్యం చేస్తారు. ఇరుపక్కల ఆస్తి యజమానుల నుండి సంతకాలు, ఎంక్వయిరీ, వీడియోలు తీసుకోవడం, ఆఫీస్ చుట్టూ తిప్పడం జరిగే పని సాధారణం. చివరకు కావలసిందేదో తీసుకున్నాకే పని ముందుకు సాగుతుందనే రైతుల వాపోతు వినిపిస్తుంది. కానీ కొందరికి మాత్రం చాలా సులువైన మార్గాలు తెలుసు. వాళ్లకు ఏమి కావాలో అది ఇస్తే భూమి లింకుల్లో ఎంతమంది వినతి పత్రాలు ఉన్నా పని సులభంగా పూర్తైపోతుంది. ఇటువంటి ఘటన పూసపాటిరేగ మండలం తాసిల్దార్ ఆఫీస్‌లో బయటకు వచ్చింది. కోనాడ గ్రామానికి చెందిన బసవ అప్పల నరసమ్మ (భర్త అచ్చు బాబు) ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, వాళ్ల నాన్నమ్మ కంభపు అప్పల నరసమ్మ పేరులో ఉన్న భూమి, వారసులకు తెలియకుండా ఆమె చిన్నానయ్య పేరు మీద ఆన్లైన్‌లో మార్పు చేసినట్టు చెబుతోంది. ఇందులో ఆమె తండ్రికి సహజ హక్కులు ఉన్నప్పటికీ, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పేరు మార్పు ఎలా జరిగిందని ప్రశ్నించింది. అదే విధంగా, ఆమె తల్లి పేరు మీద ఆమె కొనుగోలు చేసిన భూమిని కూడా, ఆమె తమ్ముడు కంభం అప్పల రెడ్డి, తండ్రి లేటు రామసూరప్పల రెడ్డి పేరుకు సర్వే నంబర్ 81.0%ూూ%లో 49 సెంట్లు మార్చారని ఆరోపించింది. ఇది ఎలా జరిగిందని వివరాలు కోరినా సంబంధిత అధికారులు సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంపై స్పందన కోసం పూసపాటిరేగ తాసిల్దార్ వెంకటరమణను ఫోన్‌లో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు. దీనితో ఉప తాసిల్దార్ కు బాధితులు వినతి పత్రం అందించారు. .

సమగ్ర వ్యవసాయ విధానాలపై అవగాహన కలిగి ఉండాలి

ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-డెంకాడ: ప్రతి రైతు సమగ్ర వ్యవసాయ విధానంపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తెలిపారు,ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏరువాక కేంద్రం విజయనగరం వారి ఆధ్వర్యంలో ఆత్మ విజయనగరం వారి సహకారంతో రబీ పంటలలో కీలక యాజమాన్య పద్ధతులు అంశంపై రైతులు ,శాస్త్రవేత్తల చర్చా గోష్టి కార్యక్రమం గురువార డెంకాడ కలిదిండి పాణిరాజు పొలంలో గురువారం నిర్వహించారు, అదేవిధంగా వ్యవసాయ విద్యార్థుల తో కలిపి రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నెల్లిమర్ల వారు లోకం నాగ మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులతో ముచ్చటించారు. కార్యక్రమంలో భాగంగా డెంకాడ కె వి సూర్యనారాయణ రాజు పొలంలో ఉన్న 12 చిరు సంచులను పరిశీలించి రైతులతో మాట్లాడటం జరిగింది వ్యవసాయం చేయడంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా లాభదాయకమైన పంటల సరళి అదేవిధంగా ప్రస్తుతం పండిస్తున్నటువంటి పంటలకి ఎటువంటి యాజమాన్య పద్ధతులు పాటించడం వలన అధిక దిగుబడి సాధించడమే కాకుండా ఖర్చులు తగ్గించుకునే విధంగా చర్యలు చేపట్టవలసిందిగా వ్యవసాయ శాస్త్రవేత్తలకు సూచించారు. పంటలతో పాటు కోళ్ళు గొర్రెలు ఆవులు పెంపకం చేపట్టినట్లయితే వాటిలో వచ్చే వ్యర్థాలను వ్యవసాయంలో వాడుకొని వ్యవసాయ సహఉత్పత్తులను వాటికి ఆహారంగా ఇస్తూ అధిక దిగుబడి అధిక తద్వారా అధిక ఆదాయం సాధించవచ్చు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల నైరా అసోసియేటెడ్ డాక్టర్ జి జోగి నాయుడు రైతులకు వివిధ సాంకేతిక యాజమాన్య పద్ధతులను సూచించారు అంతేకాక వ్యవసాయ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు తీసుకుంటూ వ్యవసాయం చేయవలసిందిగా సూచించారు. రైతులు శాస్త్రవేత్తల చర్చాగోష్ఠులు విజయనగరం ఆత్మ పథక సంచాలకులు అనురాధ పాల్గొన్నారు. ఆత్మ పథకంలో భాగంగా చేపట్టే కార్యక్రమాల్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వివరించారు ఇందులో భాగంగా రైతులను వివిధ జిల్లాలకి గాని అదే విధంగా ఇతర రాష్ట్రాలకు కానీ తీసుకునిపోయి వారికి అక్కడ అవలంబించే సాంకేతిక యాజమాన్య పద్ధతులను చూపించడం కోసం కూడా ప్రణాళిక చేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, సమన్వయకర్త డాక్టర్ కె లక్ష్మణ్ మాట్లాడుతూ రబీలో కట్టే జనం విత్తన ఉత్పత్తి లాభదాయకంగా చేపట్టవచ్చని అదేవిధంగా మొక్కజొన్న పండించే రైతులు కీలక యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు అని వివరించారు డాక్టర్ పాత్ర వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ చోడి వంటి చిరుధాన్యాలను కూడా పండించుకొని అధిక ఆదాయం సాధించవచ్చని అదే విధంగా చోడి పండించే విధి విధానాలను సాంకేతిక యాజమాన్య పద్ధతులను వివరించారు. సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ఆయన క్షేత్రంలో చేపడుతున్న వివిధ రకాల పరిశీలన పరిశోధన మరియు శాస్త్ర స్థాయిలో వారు అవలంబించేటటువంటి సమగ్ర వ్యవసాయ విధానాలను రైతులతో పంచుకున్నారు. కే సూర్యనారాయణ రాజు (పాణి రాజు) పొలంలో వరి పంటలో సిరిసంచులు కు సంబంధించి పంట కోత ప్రయోగాలు జరగగా ఆర్ఎన్ఆర్ 5048 రకం ఒక ఎకరం కు 1567 కిలోలు ఎంటియు 1121 రకం 2404 కేజీఎస్, ఎంటీయూ 1443 రకం 2,666 కజీఎస్, ఎంటీయూ 1426 రకం 2027 కేజీలు ఎన్ఎల్ఆర్ 3648 రకం 1990 కేజీలు దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో డెంకాడ మండల అధ్యక్షులు బంటుపల్లి వాసుదేవరావు వ్యవసాయ అధికారి టి సంగీత మాజీ మండల అధ్యక్షులు కంది చంద్రశేఖర రావు, పల్లె భాస్కరరావు పాల శ్రీను పైల శంకర్రావు సిరికి అప్పారావు ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు విజయనగరం వ్యవసాయ సహాయ సంచాలకులు డెంకాడ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర కరాటేలో విజయనగరం విద్యార్థులకు పతకాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అంతరాష్ట్ర కరాటే పోటీలో విజయనగరం విద్యార్థులకు పతకాలు లభించాయి. ఈ పోటీలకు సంబంధించి కరాటే కోచ్ కె.సంతోష్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జి.ఎఫ్. ఐ) అంతరాష్ట్ర కరాటే లో మన విజయనగరానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఈ పతకాలను సాధించారు. ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి ఎస్.కే.వి.టి డిగ్రీ కళాశాల,అంబేద్కర్ భవన్ లో అండర్ 14,17,19 విభాగాలలో ఈ పోటీలు జరిగాయి. అండర్14 విభాగంలో కె. శివ గణేష్ కాంస్య పతకం, అండర్ 17 విభాగంలో ఎన్.జనని రజత పతకం, అండర్ 19విభాగంలో జి. గణేష్ రజత పతకం సాధించారు. ఈ మేరకు విజయనగరానికి చెందిన శ్రీ గురుదత్తా ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాల, యజ్ఞమాన్య ప్రతినిధులు శంకర్, సతీష్, జ్యోతి మేడమ్ కోచ్ కె. సంతోష్ కుమార్ లు గురువారం పాఠశాల లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విద్యార్థులను అభినందించారు.

2002లో నమోదైన ఓటర్లను 2005తో సరిపోల్చే విధానాన్ని త్వరితగతిన పూర్తిచేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం: 2002లో నమోదైన ఓటర్లను 2005 సంవత్సరం తో సరిపోల్చే విధానాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని బూత్ లెవెల్ అధికారులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ (సర్) విధానం ద్వారా ఓటర్ల వివరాలు సరిపోల్చే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఆయా ఓటర్ల వివరాలు సరిపోల్చాలన్నారు. వాస్తవానికి విజయనగరం నియోజకవర్గం ఈ విధానం అమలు లో వెనుకబడి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ ద్వారా ఎటువంటి అవకతవకలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ఈడిటి గాంధీ పాల్గొన్నారు.

జిల్లా సైనిక సంక్షేమాధికారిగా కృష్ణారావు బాధ్యతలు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం, పార్వతీపురం ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమాధికారిగా మజ్జి కృష్ణారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఇంతకుముందు కూడా జిల్లాలో సైనిక సంక్షేమాధికారిగా పనిచేసిన అనుభవం ఉంది. ఇప్పటివరకు ఇక్కడ సైనిక సంక్షేమాధికారిగా పనిచేసిన కెవిఎస్ ప్రసాదరావు పశ్చిమగోదావరి జిల్లా అధికారిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బాధ్యతలను స్వీకరించిన కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్‌ను, డియార్వో శ్రీనివాసమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. బాధ్యతలను స్వీకరించిన కృష్ణారావును పలువురు మాజీ సైనికులు, వీరనారీమణులు, సంక్షేమ సంఘం నాయకులు, సిబ్బంది అభినందించారు.

మెరకముడిదాంలో రైతన్న మీకోసం...

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో సోమలింగపురం యూనిట్ కొర్లాం మెరక ముడిదాంలో డీపీఎం ఆనందరావు ఆధ్వర్యంలో గురువారం రైతులతో సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం ఆనందరావు మాట్లాడుతూ మామిడి తోటలకు యూరియా పొటాషియం బాస్వరం వాడకూడదని, మామిడి దిగుబడి కోసం కల్తర్ వేయకూడదని అన్నారు. మామిడి తోటలకు పలు పత్ర ద్రావణం, పుల్లట మజ్జిగ కొట్టాలని మామిడి తోటలకు పూత నిలబడుతుందని దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ శంకర్,యూనిట్ ఇంచార్జ్ కళావతి ఐ సి ఆర్ పి పరమేష్,సాయి రమేష్, వెంకటేష్ నర్సమ్మూర్తి సింహాచలం పాల్గొన్నారు.

రేపు జామిలో ఎస్‌కోట ఎమ్మెల్యే ప్రజాదర్బార్

విశాలాంధ్ర-జామి: మండలకేంద్రమైన జామిలో ఈనెల29న శనివారం ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మండలంలోని ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. నియోజకవర్గంలో అన్ని మండలాలలో పర్యటించిన ఆమె ఈవారం జామిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఈప్రజా దర్బార్‌ను నిర్వహించనున్నారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఈకార్యక్రమం ప్రారంభమవుతుందని, మండల ప్రజలు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

డ్రంక్ & డ్రైవ్ కేసుల్లో 9 మందికి జరిమానా

విశాలాంధ్ర-గంట్యాడ: విజయనగరం జిల్లా గంట్యాడ మండలం గంట్యాడ పోలీసులు ఆధ్వర్యంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా, మద్యం సేవించి, వాహనాలు నడిపిన 9 మంది వ్యక్తులు పట్టుబడ్డారన్నారు. డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 9 మందిని విజయనగరం స్పెషల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (ఎక్సైజ్ కోర్ట్) శ్రీమతి శ్రీవిద్య వారి వద్ద హాజరుపర్చగా 9 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000 లు చప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని గంట్యాడ ఎస్సై సాయి కృష్ణ తెలియజేశారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
శుక్రవారం 28, నవంబరు 2025

సైబర్ నేరాలు మైనర్ డ్రైవింగ్ పై అవగాహన

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో బుధరాయవలస ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఎస్సై జె. లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్ పై, సైబర్ నేరాల నియంత్రణపై, డ్రగ్స్ మరియు మొత్తు పదార్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి ఇ ప్పటి నుంచి సత్ప్రవర్తనతో మెలిగి మంచి మార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

నిర్లక్ష్యంగా తడిచెత్త పొడిచెత్త పరిశుభ్రపరిచే వాహనాలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో తడి చెత్త పొడి చెత్త పరిశుభ్ర పరిచే వాహనాలు కొన్ని చోట్ల చెట్ల కింద చేర్చారు. సంవత్సారాలు తరబడి ఈ వాహనాలు చెట్టు కింద పెట్టీ తుప్పుపట్టి పోయిన పట్టించుకునే అధికారులే కరువయ్యారు అని ప్రజలు వాపోతున్నారు. విష్యాల్లోకి వెళ్తే ప్రజలకు కేంద్ర రాష్ట్రం స్వచభారత్ పేరుతో దేశ వ్యాప్తంగా తడి చెత్త పొడి చెత్త మండల స్థాయి లో గ్రామ స్థాయిలో ప్రజలను పరిశుభ్రం గా ఉంచాలనే ఉద్దేశం తో నిరంతరం చెత్తను శుభ్రపరిచి రవాణా చేసి వేరే ప్రాంతాలకు తరలించి చెత్తను డంపింగ్ చేసి సంపదను సృష్టించాలని అలాగే గ్రామ స్థాయి ప్రజల ఆరోగ్యాలను పరిశుభ్రం గా ఉంచేందుకు స్వచ్ఛ భారత్ పేరుతో వాహనాలు మంజూరు చేసి మండల స్థాయి లో గ్రిన్ అంబాసిడర్ లను నియమించారు. అలాంటప్పుడు ఇలా చెత్త పరిశుభ్ర పరిచే వాహనాలను చెట్లు కింద తుప్పు పట్టినట్లు ఉంచితే స్వచ్ఛ భారత్ ఆశయాలు కొనసాగుతాయా, ప్రజలు పరిశుభ్రం గా ఉంటార అని ప్రజలు నుంచి విమర్శనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికయినా మండల స్థాయి అధికారులు దృష్టి పెట్టి ఎక్కడెక్కడ పక్కన పెట్టిన వాహనాలు కానీ , రిక్షాలు కానీ వాటిని మళ్ళీ గ్రామ పరిశుభ్రం కోసం వినియోగించినట్లు అయితే స్వచ్ఛ భారత్ ఆశయాలు నేర్వేర్చినట్లు అవుతుంది అని జిల్లా స్థాయి అధికారులను ప్రజలు కోరుతున్నారు.

మామిడి పంట పై రైతులకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలంలో పక్కి గ్రామం లోమామిడి పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఉద్యాన శాఖ అధికారిణి ఎస్.వెంకట రత్నం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రస్తకుంట బాయి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త ఎస్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి లో ఎరువులు మరియు నీటి యాజమాన్యం,పూత, పిందె సమయం లో తెగుళ్ల మరియు చీడ పీడల నివారణ గురించి తెలియజేశారు. అదేవిధంగా కాయ నిమ్మ కాయ సైజ్ లో ఉండేటప్పుడు పండ్ల తొడిమలు ను కట్టినట్లయితే పండు ఈగ, గుద్ద పుచ్చు పురుగు, బూడిద తెగలను సమర్థవంతంగా అరికట్టవచ్చును అని తెలియజేశారు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి జీవ ఎరువులు వాడుకోవాలని రైతులకు వివరించారు.అదేవిధంగా అంతరపంటలను అనగా అనాస, పెసలు, మినువులు వేసుకున్నట్లయితే అధిక దిగుబడి తీసుకోవచ్చును అని రైతులకు వివరించారు.అనంతరం రైతులతో ముఖాముఖి చర్చ జరిపి రైతుల సందేహాలు తెలుసుకొని వాటికి తగు పరిష్కారం చూపించారు. తదుపరి గ్రామంలో నిమ్మ తోటను పరిశీలించి దిగుబడి పెంచే దిశగా తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిణి ఎస్. వెంకట రత్నం మాట్లాడుతూ ఉద్యాన శాఖలో అమలు అవుతున్న పథకాలను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-దత్తిరాజేరు: వెలుగుసెర్ప్ఎఫ్పిఓ ఆధ్వర్యంలో మండలంలోని దత్తిరాజులరామచంద్రపురం,షికారు గంజి, పాచలవలస గ్రామాలలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రైతు సేవా కేంద్రాల వద్ద సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి బోడిసింగి సత్తిబాబు, గుషిడి వేణు, ఏపిఎం రమణ, సీసీ, టి ఏ , వెలుగు సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వంధ్యత్వంపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-రాజాం: భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర రాజాం చేరింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్, జి సి క్లబ్ సెక్రెటరి, గురువన నారయణ రావు హాజరై మొబైల్ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ, సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపేతం చేస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రయత్నాలను అభినందించారు. "శాస్త్రీయ సమాచారం సమాజానికి చేరితే కుటుంబాలు శక్తిమంతం అవుతాయి, భయాలు, అపోహలు తొలగుతాయి, ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. జనని యాత్ర వంటి కార్యక్రమాలు భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజనన ఆరోగ్యంపై అనివార్యమైన అవగాహనను పెంపొందించే కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు ఓయాసిస్ ఫెర్టిలిటీని అభినందిస్తున్నాను", అని అన్నారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్దుర్గా జి. రావు మాట్లాడుతూటైర్ వన్ టూ త్రీ నగరాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం అని చెప్పారు. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సంప్రదింపులు, ఉచిత ఏఎంహెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష, ఉచిత హీమోగ్లోబిన్ పరీక్షలువంటిసేవలను అందిస్తోందన్నారు. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో
ఈసేవలుమరింతసౌకర్యవంతంగాఅందించబడుతున్నాయన్నారు. రాజాం తర్వాత ఈ జనని యాత్ర అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలకు వెళ్లి మరిన్ని సముదాయాలకు అవగాహనను తీసుకెళ్తుందని చెప్పారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రతినిధి పుష్కరాజ్ షెనాయ్ మాట్లాడుతూ సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఓయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళ్తోందన్నారు. ఫెర్టిలిటీ యాత్రను ప్రారంభిస్తున్న దంపతులకు తొందరగా వైద్య మార్గదర్శకాన్ని అందించడం ద్వారా భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గం సృష్టిస్తుంది." అని వ్యక్తపరిచారు

పుట్టిన ఊరుపై పుట్టిన ఋణం

జెడ్పీ పాఠశాలకు మొబైల్ మైక్ దానం

గ్రామ సర్పంచ్ కుమారుల సత్కార్యం

విశాలాంధ్ర-వేపాడ: పుట్టిన గ్రామం పట్ల, చదువుకున్న పాఠశాల పట్ల ఋణస్మరణతో నిలవడం గొప్ప మనసున్నవారికే సాధ్యం.అదే స్ఫూర్తితో సోంపురం గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు కుమారులు మురిపిండి గోవింద, కుమార్, సత్యనారాయణలు పాఠశాల ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు రూ.25 వేల విలువైన ఆహుజా మొబైల్ మైక్‌ను తమ వ్యక్తిగత నిధులతో కొనుగోలు చేసి సోంపురం జెడ్పీ హైస్కూల్‌కు అందజేశారు.ఈ సందర్భం పాఠశాల ప్రాంగణంలో చిన్నపండుగ వాతావరణాన్ని సృష్టించింది.ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు వారి దాతృత్వాన్ని అభినందిస్తూ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుమారులు మాట్లాడుతూ మనిషి ఎంత పెద్ద స్థాయికి ఎదిగినా పుట్టిన ఊరు, చదువు నేర్పిన పాఠశాలలను మరువకూడదు.వాటి అభివృద్ధికి చేయూత నిచ్చడం మనసుకు శాంతి, సమాజానికి శక్తి.అదే భావంతో ఈ సేవా కార్యక్రమంలో భాగమైనాం అని తెలిపారు.అలాగే పాఠశాల అభివృద్ధి కోసం చదువు సంబంధిత పరికరాలు, అవసరమైన సామగ్రి అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.పుట్టిన ఊరు పట్ల ప్రేమ, పాఠశాల పట్ల బాధ్యతను నిలబెట్టిన ఈ దాతృత్వం ఇప్పుడు సోంపురం గ్రామంలో గర్వంగా వినిపిస్తుంది. అలాగే పాఠశాలకు అవసరమైన మొబైల్ మైక్ అందించిన సర్పంచ్ కుమారులకు ఇన్చార్జ్ హెచ్ ఎం జగన్నాథం విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, అరిగిపాలెం ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ, గ్రామ పెద్దలు గోర్రు పోటు రాము, జాగరపు రాము, దేముడు, ఉగ్గిన శ్రీనివాసరావు,గొర్రు పోటు అర్జున, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి

విశాలాంధ్ర-వంగర: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీరాష్ట్ర పరిశీలకులు చౌదరి నారాయణమూర్తి (బాబ్జి) అన్నారు గురువారం పటువర్ధనం గ్రామంలో పర్యటించి కార్యకర్తలు తో ' మాట్లాడారు సార్వత్రిక ఎన్నికల్లో ఏఏ బూతుల్లో మెజార్టీ తగ్గిందో, ఆ మెజార్టీ తగ్గడానికి గల కార కారణాలు భవిష్యత్తులో ఏ విధంగా ఆయా బూతుల్లో ఓట్లను పెంచుకోవడానికి అవకాశం ఉన్న మార్గాలు సూచనలను, సలహాలు చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధనలక్ష్మి కృష్ణమూర్తి ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జిగ గణపతి పిఎసిఎస్ అధ్యక్షులు బెజ్జిపురపు రవి పట్టువర్ధనం సర్పంచ్ నల్ల మురళి నాయుడు రెడ్డి గోపాల్ రావు వేగిరెడ్డి మురళి తెలుగు

బెల్ట్ షాపులపై కఠిన చర్యలు

22 మంది పై బైండోవర్ కేసులు

విశాలాంధ్ర-రాజాం: అక్రమమద్యం అమ్మకాలను నియంత్రించే చర్యలలో భాగంగా, రాజాం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతం లో అనధికార మద్యం అమ్మకాలు (బెల్ట్ షాపులు) నిర్వహిస్తు పట్టుబడిన (05) మంది పాత నేరస్థులను బిఎన్ఎస్ఎస్ చట్టం-2023లోని సెక్షన్ 129 కింద మరియు నేరనియంత్రణ లో భాగంగా (17) మంది అనుమానిత వ్యక్తులను బిఎంఎస్ఎస్ చట్టం లోని సెక్షన్ 128 కింద ఈ రోజు సంత కవిటి తహసిల్దార్ మరియు మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ముందు హాజరుపరిచి బైండోవర్ చేయడమైనది.ఈ బైండోవర్ ప్రక్రియలో, ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల అపరాధ రుసుము పూచీకత్తుపై ఒక సంవత్సర కాలవ్యవధి కి బైండోవర్ చేయడమైనది.ఈ సందర్భంగా, రాజాం ఎక్సైజ్ సీఐ ఆర్.జైభీమ్ మాట్లాడుతూ, బెల్ట్ షాపులు నిర్వహించడం అనేది చట్టరీత్యా నేరమని భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

భక్తి విరజిల్లే ఆకుల సీతంపేట

విశాలాంధ్రవేపాడ: మండలంలోనిఆకులసీతంపేటగ్రామంఆధ్యాత్మికతతోకళకళలాడుతోంది.గ్రామప్రజలఏకమనస్కత,భక్తిశ్రద్ధలతోనిర్మాణంప్రారంభమైనశ్రీశ్రీశ్రీబంగారమ్మతల్లిగుడిపనులు వేగవంతంగా,కొనసాగుతున్నాయి.తల్లి ఆశీస్సులు పొందాలన్న తపనతో గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థికంగాచేయూతనిస్తున్నారు.గ్రామంలో ధర్మభావన, దైవస్మరణ పెంపొందించేందుకు గుడి నిర్మాణం కీలక పాత్ర పోషిస్తుందని, గ్రామ ప్రజలు భక్తి మార్గంలో ఏకతాటిపైకి వస్తుండటం ఆనందకరమని మండల వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావుతెలిపారు.గ్రామస్తుల సహకారంతో ఈ గుడి నిర్మాణానికి సుమారు రూ.30 లక్షల పైగా వ్యయం కానుందని,చెప్పారు.గుడి నిర్మాణ పనులను ప్రముఖ శిల్పి,కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తికి చెందిన సీనియర్ మేస్త్రి వి.జగన్నాథరావు నడిపిస్తున్నారు.నిర్మాణ బాధ్యతల కోసం మేస్త్రికి రూ.5 లక్షలు కాంట్రాక్టుగా నిర్ణయించినట్టు గ్రామ కమిటీ సభ్యులు వెల్లడించారు.పవిత్రత, సమర్పణ, సేవ భావనలతో గ్రామ ప్రజలు కలిసి నిర్మిస్తున్న ఈ గుడి, ఆకులసీతంపేటలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతవికసింపజేయనుంది.తల్లి బంగారమ్మ కటాక్షం గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు కోరుకుంటున్నారు.

ఘనంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి మండలం వెదుల్లవలస గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ మన్నెపూరి సూర్యనారాయణ, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ నెమ్మది రామునాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, మండల నాయకుల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా నిలుస్తుందని, గత ఏడాదితో పోల్చితే ఈసారి మద్దతు ధర మరింత ఎక్కువగా అందిస్తామని తెలిపారు. అలాగే, రైతులు ఇబ్బంది పడకుండా అమ్మకాల అనంతరం ధనం సకాలంలో నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములు నాయుడు, సర్పంచ్ గుడివాడ తమ్మి నాయుడు, వైస్ సర్పంచ్ నెమ్మది రామారావు, సాగి రంగబాబు, కిరాల గౌరీ నాయుడు, నెమ్మది శివ, బర్హాల సూర్యనారాయణ, సొసైటీ కార్యదర్శి రౌతు వెంకట జగన్నాథం నాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గాసి నారాయణరావు, మన్నెపూరి రమణ తదితర నాయకులు,రైతులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో వీక్ బూత్ లను పరిశీలించినగురజాపు రాము

విశాలాంధ్ర-రాజాం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు రాజాం నియోజకవర్గంలోని వంగర, రేగిడి, ఆమదాలవలస మండలాల్లో బుధవారం, గురువారం రోజులలో పార్టీ నేతలు బూత్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సరసనాపల్లె 52వ బూత్, సంఘం 43వ బూత్‌లను టీడీపీ నాయకులు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్శన సందర్భంగా సంబంధిత బూత్‌లలో బి.ఎల్.ఓలతో సమావేశమై, బూత్ వీక్ కావడానికి కారణాలు ఏంటో తెలుసుకున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ బూత్‌లలో 100% మెజార్టీ సాధించేందుకు అవసరమైన వ్యూహాలను, చర్యలను పార్టీ కార్యకర్తలకు వివరించారు. అలాగే ప్రజలకు ఎదురవుతున్న స్థానిక సమస్యలను సేకరించారు.ఈ కార్యక్రమంలో వీక్ బూత్ పరిశీలకులు రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము, నాయకులు కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

డీఎస్పీ రాఘవులు

మూడు ప్రాంతాల్లో పోలీసుల ఫ్లాష్ మాబ్ కార్యక్రమం

విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు చీపురుపల్లి డీఎస్పి బీ.రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో యువతలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు, మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై అవగాహన కల్పించేందుకు గురువారం రాజాంలో జీఎంఆర్ కేర్ జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, బొబ్బిలి జంక్షన్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఫ్లాష్ మాబ్ రూపంలో ప్రజలకు మత్తు పదార్థాలు, వ్యసనాల అవినాభావ సంబంధం మరియు వాటి దుష్పరిణామాలపై పడుతుందని తెలిపారు.ఈ సందర్భంలో డీఎస్పీ రాఘవులు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అస్సలు దూరంగా ఉండాలని సూచించారు. ఒకసారి అలవాటు పడితే జీవితాన్ని నాశనం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించి తగిన సమయంలో మార్గనిర్దేశం చేయాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా విద్యార్థులు, యువత ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. హెల్మెట్, లైసెన్స్, స్పీడ్ నియంత్రణ వంటి అంశాలను విస్మరించడం కుటుంబాలను దుఖంలో ముంచుతుందన్నారు. మహిళలపై అకృత్యాలు, వేధింపులకు సున్నా సహనం విధానంతో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో సాగిన ఈ ఫ్లాష్ మాబ్‌కు ప్రజలు మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడపడంతో ముగ్గురికి జరిమానాలు

విశాలాంధ్ర -రేగిడి: రేగిడి ఆమదాలవలస పోలీసులు ఇటీవల చేపట్టిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురిపై కేసులు నమోదు చేశారు. కేసులను గురువారం రాజాం జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా, బాలకవివలస గ్రామానికి చెందిన ఎస్కృష్ణకు మద్యం సేవించి వాహనం నడిపినందుకు ?8,000/-, పనసలవలస గ్రామానికి చెందిన వీ. శంకర్రావుకు ?5,000/-.అదే విధంగా, ఓపెన్ డ్రింకింగ్ కేసులో బాలకవివలస గ్రామానికి చెందిన వై. తిరుపతికు కోర్టు 300/- కోర్టు వివిధ మెత్తాలో జరిమానా విధించినట్లు రేగిడి పోలీస్ సిబ్బంది తెలిపారు

నందబలగ గ్రామంలో మెడికల్ క్యాంప్ -ప్రజలకు ఆరోగ్య సేవలు

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండలం నందబలగ గ్రామంలో ప్రతి నెలా నాలుగవ గురువారం నిర్వహించే సందర్శన వైద్య శిబిరాన్ని ఈ నెల కూడా విజయవంతంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు దగ్గర్లోనే వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ క్యాంప్‌లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిద్దేశ్వరి నేతృత్వంలో నిర్వహించిన ఈ క్యాంప్‌లో ప్రజలకు అనేక వైద్య పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ చేశారు.ఈ శిబిరంలో అందించిన వైద్య సేవల వివరాలు:ఓపి పేషెంట్లు: 75,గర్భిణీల ఆరోగ్య పరీక్షలు: 04,చిన్నారుల పరీక్షలు: 03,కుష్టు (లెప్రసీ) అనుమానితుల తనిఖీలు: 04,గ్రామ ప్రజలకు ప్రాథమిక నుండి అవసరమైన వైద్య సలహాలు, ఫాలోఅప్ సేవలు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించారని వైద్య సిబ్బంది తెలిపారు.ఈ క్యాంప్ నిర్వహణలో సోపేరు ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఎంఎల్హెచ్పి, ఏఎన్ఎం, హెచ్ఏ, ఆశా వర్కర్లు, 104 సిబ్బంది, డిఈఓ తదితరులు పాల్గొని సేవలందించారు. గ్రామ ప్రజలకు సులభంగా, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

బాల్యవివాహాలపై విద్యార్థినులకు అవగాహన

విశాలాంధ్ర-కొత్తవలస: రాష్ట్రీయ కిశోరీ స్వస్థ కార్యక్రమంలో భాగంగా వియ్యంపేట పి.హెచ్.సి వైద్యాధికారి డా" బి.సింహాద్రినాయుడు, "బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకులంలో ప్రిన్సిపాల్ ఎన్.వి.ఎస్ లక్ష్మీ ఆధ్వర్యంలో అడొలెసెంట్ ఫ్రెండ్లీ హెల్త్ క్లినిక్ ను గురువారం పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థినులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించి, వారిచే ప్రతిజ్ఞ చేయించారు. హింస, ఆక్సిడెంట్స్. సూసైడ్స్, ప్రెగ్నెన్సీ, ఎస్.టి.డి డిసీజెస్, డిప్రెషన్, ఫ్యామిలీ ప్రాబ్లమ్స్, హెూమిసైడ్స్ , మెనిస్ట్రల్ డిజార్డ్స్, మెంటల్ హెల్త్ మాల్ న్యూట్రిషన్, నాన్ కమ్యూనికల్ డిసీజెస్ పై అవగాహన కల్పించారు. అలాగే అన్ని హెల్త్ వెల్నెస్ సెంటర్స్ యం.ఎల్.హెచ్.పిలు, ఏ.ఎన్.ఏమ్స్ బాల్య వివాహాలపై అవేర్నెస్ కల్పించినట్లు పి.హెచ్.ఎన్ జగదాంబ, హెచ్.వి పద్మావతి తెలిపారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరమని, బాల్యవివాహాల వలన బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి అటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకొనే అవకాశాలను దూరం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ నరసింహారావు, ఏ.ఎన్.ఎం లక్ష్మీ, ఆశ వర్కర్ వరలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయలక్ష్యంతోటీడీపీ కసరత్తు కార్యక్రమాలు నిర్వహింపు

విశాలాంధ్ర-గరివిడి: మండలం కోడూరు గ్రామంలో మంగళగిరి టీడీపీ కార్యాలయం నుంచి వచ్చిన పరిశీలకులు నిర్వహించిన సమావేశంలో గ్రామ టీడీపీ నాయకులు గవిడి హరికృష్ణ, యూనిట్ కో-కన్వీనర్ మీసాల గణపతి రావు, పప్పల చిన్నంనాయుడు, గవిడి గణేష్, మీసాల ఈశ్వరరావు, దామరసింగ్ అచ్యుతారావు, మామిడి చిన్న, కొత్తింటి వెంకటరమణ, మామిడి రాఘవ, మీసాల విజయశేఖర, యలకల బలరాం మరియు యలకల ఆదినారాయణ పాల్గొని రానున్న స్థానిక ఎన్నికల్లో టీడీపీ విజయ లక్ష్యంతో కసరత్తు కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా టీడీపీ నాయకులు గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి ప్రజలను పార్టీ వైపే ఆకర్షించి, ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఉద్దేశించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పరిశీలకులు స్పష్టం చేశారు..ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో టీడీపీ అభియానం బలపడుతూ, స్థానిక ఎన్నికల కోసం సమగ్రమైన ప్రణాళికలు రూపొందించడానికి జనం ఆకాంక్షలు స్వీకరించారు. టీడీపీ నాయకులు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కూడ భాగస్వామ్యం అవుతాయని హామీ ఇచ్చారు

జిల్లా అభివృద్ధికి కృషి చేయండి

ఉపాధిహామీ నిధులను పూర్తిగా వినియోగించుకోవాలి

సహజ ప్రసవాలు జరిగే విధంగా చూడండి

రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ జోగేశ్వరరావు

సేంద్రీయ పంటల ప్రతిపాదనపై డిఆర్‌డిఏకి అభినందనలు

విశాలాంధ్ర-విజయనగరం: అధికారులంతా జిల్లా అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మెన్ వి.జోగేశ్వరరావు కోరారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని, దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లి, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. అందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చైర్మన్ జోగేశ్వరరావుతో పాటు కమిటీ సభ్యులు నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు, వరుదు కల్యాణి గురువారం జిల్లాలో పర్యటించారు. కలెక్టరేట్లో వివిధ శాఖలకు మంజూరైన నిధులు, వినియోగం, అవసరాలపై సమీక్షించారు. వ్యవసాయం, ఉద్యానశాఖ, పశు సంవర్ధకశాఖ, మైక్రో ఇరిగేషన్, నీటిపారుదల, వైద్యారోగ్యం, విద్య, త్రాగునీరు, పంచాయితీరాజ్, జిల్లా పరిషత్, పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్ బి, డిఆర్‌డిఏ, స్త్రీశిశు సంక్షేమం తదితర శాఖలపై చర్చించారు. ఈ ప్రణాళికను రాష్ట్రమంతా అమలు చేయడానికి కృషి చేస్తామని చైర్మన్ ప్రకటించారు. జిల్లాలో మహిళా అక్షరాస్యత తక్కువగా ఉందని, దీనిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. వరి ఉత్పాదకత పెంచాలని సబ్సిడీపై రెయిన్ గన్‌లను అందజేసేందుకు ప్రతిపాదన చేయాలని సూచించారు. సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని, సిజేరియన్లను తగ్గించాలని చెప్పారు.అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, విలేజ్ హెల్త్ సెంటర్ భవనాలను పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలన్నారు.
చాలాచోట్ల అంగన్‌వాడీ కేంద్రాలు శిథిలావస్థలోను, అద్దె భవనాల్లోను ఉన్నాయని, సమీపంలో ఖాళీగా ప్రభుత్వ భవనాల్లోకి తరలించాలని సూచించారు. కమిటీ సభ్యులు, ఎంఎల్ఏ నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ చాలాచోట్ల పశువైద్యశాలలు శిథిలావస్థకు చేరాయని చెప్పారు.ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఎంఎల్‌సి వరుదు కల్యాణి మాట్లాడుతూ వర్షాలవల్ల వరిపంట కొంతమేర దెబ్బతిన్నదని, నూకలు ఎక్కువగా వస్తుండటం వల్ల, ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు రైతు నష్టపోకుండా చూడాలని కోరారు. కమిటీ డిప్యూటీ కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా అధికారిణులు ఎక్కువగా ఉన్నప్పటికీ సమర్థవంతంగా పరిచేస్తున్నారని చెప్పారు. అలాగే సేంద్రీయ వ్యవసాయం విషయంలో డిఆర్‌డిఏ పిడిని ప్రత్యేకంగా అభినందించారు. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్ చైర్మన్‌కు వివరించారు. జిల్లాలో ఆయిల్ పాం వృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సిపిఓ పి.బాలాజీ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు.

ఉపాధ్యాయుల మండల స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-మెంటాడ: మెంటాడ మండలంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల కోసం ఈ నెల 29న మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల సమన్వయకర్త జి. సత్యవతి తెలిపారు. డిప్యూటీ డి.ఇ.ఓ కె. మోహనరావు, ఎం.ఇ.ఓ-2 శివాజీవర్మ ఆధ్వర్యంలో మెంటాడ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పోటీలు జరగనున్నాయని తెలిపారు.ఉపాధ్యాయినిల కోసం త్రోబాల్, ఉపాధ్యాయుల కోసం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసినట్లు సత్యవతి వివరించారు. ఆసక్తి గల ఉపాధ్యాయులు ఆయా క్రీడా విభాగాల్లో పాల్గొనవచ్చని ఆమె సూచించారు.మండలంలోని విద్యాసంస్థల ఉపాధ్యాయులు పోటీలలో చురుకుగా పాలుపంచుకొని విజయవంతం చేయాలని సమన్వయకర్త కోరారు.

వేపాడలో 19వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం : ఏపీఓ పి. ఆదిలక్ష్మి.

విశాలాంధ్ర-వేపాడ : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిధిలో చేపట్టిన పనులపై సమగ్ర సమీక్ష నిర్వహిం చేందుకు 19వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సమావేశానికి ఎంపీడీఓ సిహెచ్.సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏపీఓ పి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామంలో జరుగుతున్న పనుల పారదర్శకత, నాణ్యత, లబ్ధిదారుల హాజరు, మస్టర్ రోల్స్ పరిశీలన, భూసర్వే రికార్డుల సరైన నమోదు వంటి అంశాలను సామాజిక తనిఖీ ద్వారా విపులంగా పరిశీలించడం ఆదేశించబడిందని తెలిపారు.సామాజిక తనిఖీ బృందాలు ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందితో గ్రామాల వారీగామోహరింపజేయబడతాయని ఆమె వివరించారు.ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన మరియు కొనసాగుతున్న పనులపై భౌతిక పరిశీలన, లబ్ధిదారుల వాంగ్మూలాలు, పనుల నాణ్యత తనిఖీ, చెల్లింపుల ధృవీకరణ వంటి అంశాలపై సమగ్రంగా ఆడిట్ నిర్వహిస్తారని తెలియజేశారు. అలాగే ప్రతి శాఖ కూడా తమ పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించాలని, అధికారులను సమన్వయ అధికారులను ఆదేశించారు.అలాగే రాబోయే 19వ విడత సామాజిక తనిఖీ కోసం గ్రామాల వారీగా ప్రాథమిక సర్వే జాబితాలను సిద్ధం చేయడం బృందాల నియామకం ఫీల్డ్ సందర్శన తేదీలను ఖరారు చేయడంవంటి ముఖ్య నిర్ణయాలను ఈ సమావేశంలో తీసుకున్నట్లు ఏపీఓ పి.ఆదిలక్ష్మి తెలిపారు.సామాజిక తనిఖీ ద్వారా పారదర్శకత పెరిగి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పై ప్రజలకు సరైన అవగాహన కలుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎస్ఆర్పీ బి. సూర్యనారాయణ, డిఆర్పీలు, భద్ర,వెంకటరావు,సత్యనారాయణ లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ ఫీల్డ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని పట్టణములోని సుబ్బిరాంరెడ్డి కళ్యాణ మండపంలో శనివారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గేదెల తిరుపతి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ నుండి రాహుల్ గాంధీ మరియు మల్లికార్జున్ ఖర్గే ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి ఏఐసిసి అబ్జర్వర్ రాఘవేంద్ర దాసు, ఏపీసీసీ అబ్జర్వర్ బొడ్డు శ్రీను, జీ. వి .త్రినాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, మరియు నవభారత్ , ఏ.పీ. సి. సి. ఎస్. టి. సెల్ చైర్మన్ మొదలగువారు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ కలిసి పనిచేసేదానికి మన బాధ్యతగా కాంగ్రెస్ పార్టీని క్రింద లెవెల్ నుండి బలోపేతం చేసే క్రమములో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో ఎస్ఎఫ్ఐ 33వ జిల్లా మహాసభలు గురువారం ప్రారంభమయ్యాయి. ముందుగా కాంప్లెక్స్ నుండి వేలాది మంది విద్యార్థులతో ర్యాలీ నడిచింది. గురజాడ కళాభారతి లో బహిరంగ సభ అధ్యక్షులు డి రాము ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ 33 వ జిల్లా మహాసభలకు ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఐషి గోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐషి గోష్ మాట్లాడుతూ దేశంలో విద్య పైన సామూహిక దాడి జరుగుతుందని , కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి చాలామంది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసిందన్నారు. స్వాతంత్రం వచ్చి దాదాపుగా 78 సంవత్సరాలు అవుతున్న భారతదేశంలో సరైన పాఠశాల లేక, సరైన సౌకర్యాలు లేక అనేకమంది విద్యార్థులు చనిపోతున్నారన్నారు. గుమ్మలక్ష్మీ పురం లో సరైన సౌకర్యాలు లేక ఎనిమిది మంది విద్యార్థులు చనిపోవడం దురదృష్టకరం అన్నారు బిజెపి పాలిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్‌లో దాదాపుగా 77 వేల ప్రభుత్వ పాఠశాలలు మూసేశారన్నారు. ప్రస్తుతం రాజ్యాంగం మీద డెమోక్రసీ మీద చాలా పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్ మాట్లాడుతూ., ఈ రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినటువంటి ఎన్డీఏ కూటమి ఈరోజు ప్రజల సొమ్ముతో కట్టినటువంటి మెడికల్ కళాశాలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ వాళ్లకు అప్పనంగా అప్పజెప్తున్నారన్నారు. జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేష్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆర్ శిరీష మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు మాత్రం కల్లబొళ్ళు మాటలు చెబుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి చిన్న బాబు ,జే రవికుమార్, ఎం వెంకీ ,పి రమేష్ సహాయ కార్యదర్శులు శిరీష, వంశీ ,రాజు ,సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై గోడౌన్ ను సందర్శించిన సివిల్ సప్లై సంస్థ మేనేజర్లు

విశాలాంధ్ర-రాజాం: రాజాంలోని సివిల్ సప్లయ్ సంస్థ గొడౌన్ లో స్టాక్ వివరాలపై నవంబరు నెలాఖరుకు స్పష్టత వస్తుందని సివిల్ సప్లయ్ సంస్థ జిల్లా అసిస్టెంట్ మేనేజర్లు వెంకటరమణ, శ్రీరామ్ తెలిపారు. గొడౌన్ లో కొంత స్టాక్ గల్లంతు అయిందని మీడియాలో వార్తలు వచ్చిన నేపథ్యంలో గురువారం పరిశీలించేందుకు రాజాం వచ్చిన వారు మాట్లాడుతూ, ప్రస్తుతం సరకులు రేషన్ దుకాణాలకు వెళ్తున్నాయని, ఈ సమయంలో 'స్టాక్' లెక్కించడం సాధ్యపడదన్నారు. నవంబరు నెల ప్రారంభం నాటికి ఉండే స్టాక్, నెలాఖరు నాటికి ఉండే స్టాక్ వివరాలు తెలిస్తే తప్ప, గొడౌన్లో స్టాక్ పొజిషన్పై స్పష్టత వచ్చే అవకాశమే లేదని చెప్పారు. మధ్యలో స్టాక్ వివరాలు లెక్కించలేమన్నారు. మొత్తం రేషన్ దుకాణాలు, స్కూళ్లు, అంగన్వాడీ కేంద్రాలు అన్నింటికీ స్టాక్ తరలింపు జరిగిన తరువాత నిల్వ ఉన్న స్టాక్ తేలిపోతుందన్నారు.డిసెంబరు నుంచి కొత్త ఇన్ఛార్జ్ రాజాంలోని సివిల్ సప్లయి గొడౌన్ ఇన్ఛార్జ్ గా నియమితులైన గంగాభవానీ డిసెంబరు 1 నుంచి బాధ్యతలు స్వీకరిస్తారని, అంతవరకు ప్రస్తుత ఇన్ఛార్జ్ శ్రీనివాసరావు కొనసాగుతారని ఏఎంలు చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఇన్ఛార్జ్ ఆధ్వర్యంలోనే స్టాక్ తరలింపులు జరుగుతున్నాయన్నారు. కొత్తవారికి ఆయన పూర్తిస్థాయిలో ఛార్జ్ హేండోవర్ చేయాల్సి ఉంటుందన్నారు. అప్పుడు 'అన్ని లెక్కలు' తేటతెల్లం అవుతాయన్నారు.

సాంకేతికతను ప్రణాళికతో వినియోగించుకొని లక్ష్యాన్ని సాధించాలి

ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సి.ఎస్.ఆర్. పథకంలో భాగంగా విద్యార్థినులకు సైకిళ్ళను అందజేసే కార్యక్రమంకు ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ మహారాజ సంస్కృత పాఠశాలలో చదువుతూ, సుదూర ప్రాంతాల నుండి పాఠశాలకు వచ్చే 16మంది విద్యార్థినులకు గుర్తించి, ఎస్.బి.ఐ. వారి సౌజన్యంతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సైకిళ్ళను అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - పాఠశాల విద్యను అభ్యసించే సమయంలో విద్యార్థినులకు 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్' వంటి విషయాలపై అవగాహన ఉండాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు శక్తి టీమ్స్ ను పంపి, విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మానవ మృగాలు ముక్కు పచ్చలారని మైనరు బాలికలను లైంగికంగా వేధిస్తున్న సంఘటనలు వెలుగుచూస్తున్నాయన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, ఏదైనా సంఘటన జరిగితే ఎవరికి ఫిర్యాదు చేయాలన్న అంశాలపట్ల విద్యార్థులను చైతన్యపరుస్తున్నామన్నారు. ప్రతీ విద్యార్థి తాను చదువుతున్న కాలం లోనే భవిష్యత్తుకు సంబంధించి లక్ష్యం ఏర్పరుచుకొని, లక్ష్య సాధనకు కృషి చెయ్యాలన్నారు. ప్రజలందరికీ ప్రస్తుతం ఇంటర్నెట్ అందుబాటులో ఉందని, ఇంటర్నెట్ను వినియోగించుకొని లక్ష్య సాధనకు సంబంధించిన విషయాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. అంతేతప్పా, ఇంటర్నెట్ను దుర్వినియోగం చేస్తూ, అనవసర విషయాలకు ప్రాధాన్యత కల్పిస్తూ, సోషల్ మీడియా, రీల్స్ అంటూ సమయాన్ని వృధా చేస్తే, భవిష్యత్తులో బాధపడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. చిన్న వయస్సు లో బాలికలను మభ్యపెడుతూ, వారికి తాయిలాలు ఇచ్చి, మాయ మాటలు చెప్పి, లైంగిక వేధింపులకు పాల్పడే వ్యక్తుల మాటలను నమ్మవద్దన్నారు. దురుద్దేశంతో అటువంటి వ్యక్తుల ప్రలోభాలకు, అకృత్యాలకు లొంగితే చిన్న వయస్సులోనే పిల్లల జీవితాలు నాశనం అవుతాయన్నారు. ఇటువంటి నేరాలను తీవ్రంగా పరిగణించాలన్నారు. కావున, టీనేజ్లో ఇతరుల ఆకర్షణకు లోనుకావద్దని, చదువు, లక్ష్యం పై శ్రద్ధపెట్టి, తల్లిదండ్రులకు, ఉన్న ఊరు, జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఉత్త రాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడు తుందన్నారు. విద్యా ర్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకొని, తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానాలకు ఎదిగి, మంచి విజయాలను సాధించాలన్నారు. సైబరు మోసాలకు గురికాకుండా ప్రతీ ఒక్కరూ టెక్నాలజీ పట్ల అవగాహన పెంచుకోవా అన్నారు. చదువుకొనే సమయంలో విద్యార్థులు చెడు మార్గంలో పయనించకుండా లక్ష్య సాధన వైపు నడవాలన్నారు. మద్యం, గంజాయి వంటి దురలవాట్లకు లోను కావద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావద్దన్నారు. వాహనం నడిపే సమయంలో మీ కుటుంబ సభ్యులు తప్పనిసరిగా హెల్మెట్స్ ధరించే విధంగా మాడాల న్నారు. డిజిటల్ అరెస్టు, సైబరు నేరాలు పట్ల అవగాహన పెంచుకొని, మీ ప్రాంతంలో ఉండే పెద్దలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని యువతకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ. రీజనల్ మేనేజరు ఎం.సురేష్ బాబు, విజయనగరం ఇంచార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, డిఈఓ కే.వెంకట రమణ, ఎస్బీఐ జోనల్ సెక్రటరీ ఎం.రమేష్ కుమార్, ఎస్.బి.ఐ. హెచ్ఆర్ మేనేజరు పి.ఎస్.చారి, పాఠశాల హెచ్.ఎం. టి.లలిత కుమారి, 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాస్ ఇతర అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిల్లుల యజమానులు 100 కేజీల కంటే ధాన్యం రైతులు నుండి అధికంగా తీసుకుంటే కఠిన చర్యలు

తహశీల్దార్ ఎం శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లు యజమానులు 100 కేజీల కంటే ఎక్కువ ధాన్యము తీసుకోకూడదని అలా చేస్తే మిల్లుల యజమానుల పైన కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ ఎం శ్రీను హెచ్చరించారు. గురువారం పలు రైస్ మిల్లులను తహశీల్దార్ ఎం శ్రీను, మండల వ్యవసాయ శాఖ అధికారి మజ్జ శ్యాంసుందర్, సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్ లు పరిశీలన చేశారు. ధాన్యం పండించిన రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యం తరలించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ..

ఓల్డ్ ఏజ్ హోమ్ కి నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళ తరలింపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) : రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బాల సతీష్ ఆదేశాల మేరకు. శృంగవరపుకోట పోలీస్ స్టేషన్ పరిధి బొడ్డవర గ్రామంలో ఒడిస్సా కు చెందిన ఒక మహిళ ఆరు సంవత్సరాల నుండి భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తుందని కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన మహిళ ఎడమ కాలుకు బలమైన దెబ్బలు తగలడంతో ఆవిడ నడవలేని పరిస్థితిలో ఉంది.కాబట్టి స్థానిక ప్రజలు, బిగ్ టీవీ ఛానల్ రిపోర్టర్ నాయుడు, సతీష్, భార్గవ్, రమేష్, బొడ్డవర పంచాయతీ సెక్రెటరీ బంగారునాయుడు, కాండ్రెగుల ఈశ్వరరావు గణేష్ తదితరులు రెడ్ క్రాస్ సిబ్బందికి గురువారం సమాచారం అందించినారు.వారు ఆమెను అక్కనుండి తీసుకువెళ్లి పెందుర్తిలో ఉన్న "లయోలా" ఓల్డ్ ఏజ్ హెూం కి తరలించామని తెలిపారు.

పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న అంచనాల కమిటీ...

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్: రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వి.జోగేశ్వరరావు, సభ్యులు నిమ్మక జయకృష్ణ, పివివి సూర్యనారాయణరాజు, డిప్యుటీ కార్యదర్శి రాజ్‌కుమార్, శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనం గుడివద్ద ఆలయ ఈఓ కె.శిరీష ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, పూజారులు అధికార లాంఛనాలతో కమిటీ సభ్యులకు స్వాగతం పలికారు. ప్రత్యేక ఆశీర్వచనం అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.